# రైతు వేదికలో రైతులకు యాసంగి పంటలపై అవగాహన సదస్సు నిర్వహించిన

## జిల్లా వ్యవసాయ అధికారిని టి రాధిక



దుబ్బాక (అర్ సి) మేజర్ న్యూస్:దుబ్బాక మండల పరిధిలోని చెల్లాపూర్ రైతు వేదికలో రైతులకు యాసంగి పంటలపై అవగాహన కల్పించిన జిల్లా వ్యవసాయ అధికారిని టి రాధిక పాల్గొని రైతులకు కింది సూచనలు చేశారు.వరి పంట కోసిన తర్వాత వరి కొయ్యలను పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్నడం ద్వారా పంటలో భూసారం పెంపొందించుకోవచ్చన్నారు. ఎకరాకు 50-100 కిలోల ఎస్ ఎస్ పి ఎరువు లేదా ప్రోపెల్. ఎంపోవర్. ను చల్లుకొన్నచో వారం రోజులలో కుళ్ళి పోవును. వరి పంటలో చౌడు సమస్య అధికం అవుతున్నందున జనుము జీలుగ లేదాపెసరలాంటి పంటలు వేసుకోవాలన్నారు. జిప్సం ఒక ఎకరాకు 100 కిలోలువేసుకోవాలి. సల్ఫర్ ఎరువులనుతగ్గించుకోవాలనితెలిపారు. రైతు సోదరులు నారు పోసేముందు నారు మడిలో మొగి పురుగు నివారణకు 800 గ్రాముల కార్బో ఫ్యూరాన్ గుళికలు చల్లుకోవాలి అన్నారు. యాసంగి కాలానికి రైతులకు అవసరమైన అన్ని రకాల వి త్తనాలు ఎరువులు అర్స్క పాక్స్ డీసీఎంఎస్ కేంద్రాలలో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. రైతులు మార్కెట్ కు అనుగుణంగా పామాయిల్ పంటను ప్రత్యామ్నాయ పంటగా ఎంచుకొని అధిక మొత్తంలో సాగుచేసి అధిక లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఏ డి ఏ మల్లయ్య, ఏ ఓ ప్రవీణ్, ఏ ఈ ఓ కవిత కౌన్సిలర్లు మట్ట మల్లారెడ్డి దేవాలక్ష్మి సంజీవరెడ్డి రైతులు పాల్గొన్నారు.

# బొల్లారంకి నూతనంగా వచ్చిన

## సిఐ ని సన్మానించిన గుండ్ల మహేందర్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పోలీస్ స్టేషన్ లో నూతన సి.ఐ బాధ్యతలు చేపట్టిన రవీందర్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి శు ( s ✓ ఎ ా ం ✓ ం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐ ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పారిశ్రామిక వార్డులో శాంతిభద్రతల స్థాపనకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. అనంతరం బదిలీపై ఐజిపి కార్యాలయానికి వెళ్లిన సి.ఐ ఏ.గంగాధర్ మున్సిపాలిటీ పరిధిలో శాంతి భద్రతల స్థాపనకు చేసిన కృషిని అభినందించారు. బాధ్యతగా విధులు నిర్వహించడమే కాకుండా మానవీయ కోణంలో స్పందించి అండగా నిలబడ్డారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు, బాధితుల పక్షాన నిలబడిన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రూపేష్,సందీప్ రెడ్డి, జాకిర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విజ్ఞానమే దేశ అభివృద్ధికి పునాది : ఎస్సై శంకర్



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : శాస్త్రీయ విజ్ఞానం దేశాభివృద్ధికి పునాదని ఎస్సై శంకర్, అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో శంకరంపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు ప్రభుత్వ మోడల్ స్కూల్ లో మహిళల రక్షణ- వ్యక్తిత్వ వికాసం- సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎస్ఐ శంకర్, ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ విటల్, పోలీస్ సిబ్బంది జ్యోతి, రమేష్, రవి, స్పెషల్ ఆఫీసర్ విజయ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు,

# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలకు

## ఎంపికైన జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు జిల్ల స్థాయి సైన్స్ ఫెయిర్ 2024 పోటీల్లో పాఠశాల ఆరవ తరగతి విద్యార్థి గౌతమ్, ఏడవ తరగతి విద్యార్థి గౌతమ్ కృష్ణ




సైన్స్ నమూనాలతో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. గత మూడు రోజులుగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆంథోని పాఠశాలలో సైన్స్ ఫెయిర్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శనివారం పోటీల్లో వ్యర్థ నీటి శుద్ధికరణ ప్రాజెక్టులో ఉత్తమ ప్రతిభ చాటిన ఇద్దరు విద్యార్థులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, విద్యాధికారి వెంకటేశ్వర్లు తో కలిసి బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. సైన్స్ ఫెయిర్ పోటీల్లో అద్భుత ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ కె.సతీష్ కుమార్, కో ఫౌండర్ స్మిత భోగరాజు, ప్రిన్సిపల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డి.నాగమణి ప్రత్యేకంగా అభినందించారు.

# క్రీడల్లో రాణించాలి



సంగారెడ్డి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈశా గ్రామోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈశా ఫౌండేషన్ శనివారం నిర్వహించిన ఈ క్రీడా పోటిల్లో 25 వాలీబాల్ జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి డి వైఎస్ వో ఖాసిమ్ బేగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అతిథులుగా తెలంగాణ యువజన సంఘాల సమితి ప్రెసిడెంట్ డా.కూన వేణు, గోపాలకృష్ణ, వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ జి. కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ మచ్చేంద్ర, తులసీదాస్ ఆటగాళ్ళను ఉత్తేజపరిచారు. చూడడానికి విచ్చేసిన గ్రామస్థులు వివిధ సాంస్కృతిక, కోలాహలంగా జరిగింది. 2004లో సద్గురు ప్రారంభించిన ఈశా గ్రామోత్సవం, గ్రామీణ భారతదేశ స్ఫూర్తిని తెలియజేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణలలో 26 జిల్లాలలో ఈ నెల 16 నుండి డిసెంబర్ 28 వరకు క్లస్టర్(జిల్లా స్థాయి), డివిజనల్(రాష్ట్ర స్థాయి) ఫైనల్(దక్షిణ భారత దేశ రాష్ట్రాల పోటీ) - 3 దశల్లో మ్యాచ్లు నిర్వహించడం జరుగుతుందని, ప్రతీ స్థాయిలో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు మెరిట్ సర్టిఫికెట్ నగదు బహుమానం ఉంటుంది. సద్గురు సమక్షంలో ఫైనల్ ఈవెంట్ డిసెంబర్ 28న ఈశా యోగా సెంటర్, కోయంబత్తూరులోని ఆదియోగి వద్ద జరుగుతుందని, విజేత జట్లకు ఈశా రిజువినేషన్ ట్రోఫీ ఇంకా నగదు బహుమతులు - వాలీబాల్ (పురుషులు): రూ. 5 లక్షలు, త్రోబాల్ (మహిళలు): రూ. 5 లక్షలు. మొత్తంగా కోటి రూపాయలకు పైగా నగదు బహుమతులు ఉంటాయి.

## రాయికోడ్ పోలీస్ ఠాణా ను అకస్మాత్తుగా తనిఖీ చేసిన డిఎస్పి రామ్మోహన్ రెడ్డి



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ పోలీస్ ఠాణా ను శనివారం నాడు అకస్మాత్తుగా జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి తనిఖీ చేశారు పెండింగ్ ఫైల్స్ మరియు తదితర కేసుల స్థితిగతులపై పరిశీలించారు గ్రామాలలో పోలీస్ అధికారులు పెట్రో కార్ బ్లూ కోర్ట్ సిబ్బంది తరచు గ్రామాలలో పర్యటిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించాలన్నారు. కేసుల దర్యాప్తులో క్వాలిటీ ఇన్వేస్టిగేషన్ పద్ధతులను పాటించాలన్నారు మరియు పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ యొక్క కార్యక్రమంలో జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి జహీరాబాద్ రూలర్ సిఐ హనుమంతు స్థానిక ఎస్సై నారాయణ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కస్తూరిబా పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో




మద్దూర్/మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను శనివారం మద్దూర్ ఎంపీడీవో రామ్మోహన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన అన్ని ఏర్పాటను విద్యార్థులకు కల్పించాలని సూచించినట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదన్నారు. అనంతరం పాఠశాలలో పండించే ఆర్గానిక్ కూరగాయలను ఆకుకూరలను కరివేపాకు మొక్కలను పరిశీలించారు. విద్యార్థులకు ఆర్గానిక్ కూరగాయలను అందించడం పట్ల పాఠశాల ఎస్ ఓ ని ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాఠశాల ఎస్ఓ స్వప్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేబర్తి పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమం




మద్దూర్/మేజర్ న్యూస్ : వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో ని హై స్కూల్ ప్రైమరీ స్కూల్లో పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ ఆధ్వర్యంలో శనివారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కరివేపాకు తదితర మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన మొక్కలను ఎప్పటికప్పుడు వాటికి సస్యరక్షణ అందిస్తూ మొక్క ఎదిగే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వరదరాజు, ఇంచార్జ్ హెడ్మాస్టర్ చంద్రబాను, ఉపాధ్యాయ బృందం ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు కనకయ్య భాస్కర్ ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


ఆదివారం 24 నవంబరు 2024


# ఇందిరమ్మ ఇండ్ల సర్వే

● పైలెట్ ప్రాజెక్టు క్రింద మెదక్ జిల్లాకు చోటు





: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


మిగతా 5లో


## కొల్చారం మండలంలో డిపిఓ పర్యటన




మిగతా 5లో


## రాష్ట్ర న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్




మిగతా 4లో


## ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి



● సంగారెడ్డి, అందోల్ ఆర్డీఓ కార్యాలయాలు తనిఖీ. ● ప్రత్యేక ఓటర్ నమోదు పరిశీలన. ● సంగారెడ్డి కలెక్టరేట్లో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశం. ● పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతన ఓటర్ నమోదు, ● ఎమ్మెల్సీ ఓటర్ నమోదు వివరాలు ఎన్నికల కమిషనర్‌కు తెలిపిన కలెక్టర్ క్రాంతి వల్లూరు


మిగతా 5లో


## సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి :జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మిగతా 4లో


## పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు :సిపి అనురాధ




మిగతా 4లో



సూర్య

విలేకరులు కావలెను

ఈ క్రింది జోన్‌లలో పనిచేయుటకు విలేకరులు కావలెను. వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

కావలసిన సెంటర్లు

గుమ్మడిదల, అమీన్‌పూర్, కంది, సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, మునిపల్లి, మొగుడంపల్లి, నారాయణఖేడ్, సిర్గాపూర్, మానూర్, నాగలిగిద్ద, కంగ్టి, నిజాంపేట్, హత్నూర్, చౌటకూరు, వటపల్లి, ఝరాసంగం.

ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన ఫోన్ నెం. 9949922815

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు

## నాణ్యమైన ఆహారం అందించాలి :జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు చేపట్టాలని జిల్లాలో అన్ని సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపల్స్, వార్డెన్స్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.శనివారం ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల, కేజీబీవీ, రెసిడెన్షియల్, అర్బన్ రెసిడెన్షియల్ విద్యార్థులకు ఫుడ్ పాయిజింగ్ జరగకుండా, నాణ్యమైన ఆహారం అందించే అంశంపై సంబంధిత, అన్ని సంక్షేమ వసతి గృహాల జిల్లా అధికారులు, హాస్టల్ వార్డెన్స్, ప్రిన్సిపల్స్ తో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవసతి గృహాలకు సరఫరా అవుతున్న బియ్యం, సరుకుల నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. ముడి సరుకులు నిలువచేసే స్టోర్ రూమ్ లో పరిశుభ్రంగా ఉంచాలని, వంట పాత్రలు క్లీనింగ్లో జాగ్రత్తలు తీసుకోవాలని, వంట చేసే సిబ్బంది పరిశుభ్రంగా ఉండాలని సబ్బుతో చేతులు కాళ్లు శుభ్రపరచుకోవాలని, నాణ్యమైన సన్న బియ్యం, తాజా కూరగాయలు తో మెనూ సిద్ధం చేయాలన్నారు. భోజనం సిద్ధం చేసి పాఠశాల వసతి గృహాల విద్యార్థులకు అందించేటప్పుడు తప్పనిసరిగా వంటను టేస్ట్ చేయాలని, ఆ విధంగా చేసిన యెడల ఆహార పదార్థాల నాణ్యత రుచులు తెలుస్తాయని, ఏమైనా ఆహారం కల్తీ జరిగిన వెంటనే గుర్తించి విద్యార్థులకు ఆహారం వలన పాయిజన్ జరగకుండా చర్యలు చేపట్టి వచ్చున్నారు.పప్పులు, ఇతర దినుసులు మరియు ఇతర సరఫరా సామగ్రి నాణ్యతను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.ఆర్.ఓ ప్లాంట్లు పనితీరును పరిశీలించాలని సురక్షిత మంచినీరు అందించాలని సూచించారు. వారానికి కనీసం మూడు సార్లు వసతి గృహాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వచ్చే మంగళ, బుధవారాలలో వంట చేసే సిబ్బందికి శిక్షణ నిర్వహించాలని శిక్షణలో పాఠశాలలు,హాస్టల్స్ లో సన్న బియ్యం తాజా కూరగాయలతో నాణ్యమైన భోజనం తయారు చేసి పరిశుభ్రతతో విద్యార్థిని విద్యార్థులకు వడ్డించే విధానం పూర్తి అవగాహన చేయాలన్నారు.ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ఆహార నాణ్యతను పరిశీలించే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఏదేని నాణ్యతలో లోపించి విద్యార్థులు ఇబ్బందులు పడితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అన్ని వసతి గృహాలును మండల ప్రత్యేక అధికారులు, లు తనిఖీలు నిర్వహించి నివేదికలు సేకరించాలని సూచించారు.అంతకుముందు హైదరాబాదు నుండి చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి అన్ని జిల్లా కలెక్టర్లకు సంక్షేమ వసతిగృహాల నాణ్యమైన భోజనం అందించడం పై సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సెల్ కాన్ఫరెన్స్లో మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ వసతిగృహాల్లో సమస్యల నివృత్తికి జిల్లాస్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఇందులో అదనపు కలెక్టర్ నగేష్ ప్రత్యేక అధికారిగా, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, పౌరసరఫరాల శాఖ అధికారి వీరందరూ సమన్వయంతో అన్ని సంక్షేమ వసతిగృహాలు రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి, లోటుపాట్లను సవరించే ప్రక్రియ చేపట్టేందుకు పగడ్బందీగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నాగేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ ,జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ, ఎస్సీ సంక్షేమ అధికారి, శశికళ,బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, మైనారిటీ సంక్షేమ అధికారి జె మాళ్ళనాయక్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు :సిపి అనురాధ

**- జిల్లాలో 9 పరీక్షా కేంద్రాలు - పరీక్షల నిర్వహణకు పటిష్ట భద్రత - పోలీస్ అదికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మెరిట్ స్కాలర్షిప్ ఎగ్జామ్ సందర్భంగా సిద్దిపేట జిల్లాలోని (09) పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ - 2023 (144 సెక్షన్ అమలు)లో ఉంటుందనీ సిపి అనురాధ శనివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. నేడు నిర్వహించే మెరిట్ స్కాలర్ షిప్ ఎగ్జామ్ పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 06.00 గంటల నుండి సాయంత్రం 4:00 గం: వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు భద్రత చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, పరిక్ష కేంద్రాల వద్ద పట్టిఇష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో ఎనిమిదవ తరగతి చదివే విద్యార్థులకు మాత్రమే మెరిట్ స్కాలర్షిప్ ఎగ్జామ్ జరుపబడుతుందన్నారు.గవర్నమెంట్ హై స్కూల్ బాయ్స్ ఎడ్యుకేషన్ హబ్ సంగాపూర్ రోడ్డు గజ్వేల్ , జిల్లా పరిషత్ హై స్కూల్ గర్ల్స్ గజ్వేల్, తెలంగాణ మోడల్ స్కూల్ హుస్నాబాద్ ,జిల్లా పరిషత్ హై స్కూల్ హుస్నాబాద్ ,గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ మెదక్ రోడ్ సిద్దిపేట , గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, సిద్దిపేట్, గవర్నమెంట్ న్యూ హై స్కూల్ సిద్దిపేట్, జిల్లా పరిషత్ హై స్కూల్ ఇంద్రానగర్-ఏ సిద్దిపేట ,జిల్లా పరిషత్ హై స్కూల్ ఇంద్రానగర్-బి పరీక్షా కేంద్రాల్లో మెరిట్ స్కాలర్ షిప్ ఎగ్జామ్ నిర్వహించబడుతుండన్నారు.విద్యార్థులు నిర్ణీత సమయానికి హాజరు కావాలని సూచించారు.

# అక్కా మీ ఆశీర్వాదం ఉండాలంటూ మంత్రి కొండా సురేఖను కోరిన జి.శ్రీనివాస్

సిద్దిపేట:మేజర్ న్యూస్: తమ సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్న కొండా సురేఖ తమ జిల్లాలో ఎక్కువ సమయం కేటాయించాలని కోరారు జీ.శ్రీనివాస్.రాష్ట్ర అటవీ,పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖను రాష్ట్ర సచివాలయంలోని తన చాంబర్ లో గౌరవ పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట పట్టణ మాజీ అధ్యక్షుడు జి.శ్రీనివాస్.ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించారు.అనంతరం జి శ్రీనివాస్ మంత్రి కొండా సురేఖతో మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్న తాను సిద్దిపేటకు ఎక్కువ సమయం కేటాయించాలని కోరారు.అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులతో ఒక రోజంతా ఉండి వారికి మార్గదర్శనం చేసే విధంగా వ్యవహరించి స్థానిక కార్యకర్తల్లో,నాయకుల్లో మరింత ఉత్సాహాన్ని నింపాలని కోరారు.నామినేటెడ్ పదవుల్లో కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన నాయకులకు,కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రిని కోరారు.అక్కా మాపై మీ ఆశీర్వాదం ఉండాలని మీరు ఎప్పుడూ అండగా నిలిచి ప్రోత్సాహం అందిస్తే మరింత ఉత్సాహంగా పనిచేస్తామని మంత్రికి



విన్నవించారు జి.శ్రీనివాస్.ఈ సందర్భంగా శ్రీనివాస్ వెంట దేవులపల్లి యాదగిరి,ఆసిఫ్ తదితర నాయకులున్నారు.

# రాష్ట్ర న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్



బెజ్జంకి,సూర్యన్యూస్: రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి నచ్చరాజు వెంకట శ్రావణ్ కుమార్ తన స్వగ్రామం మండలంలోని గుగ్గిల్లలో బస చేయగా ఆయనను శనివారం కలెక్టర్ మనుచౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి వెంకట శ్రావణ్ కుమార్ కలెక్టర్ మను చౌదరికి పుష్పగుచ్చం అందజేసి సాధారణంగా ఆహ్వానించారు.అనంతరం న్యాయమూర్తి తన బాల్యం,విద్య,జ్ఞాపకాల ప్రదర్శనతో కలెక్టరుకు వివరించారు.అనంతరం కలెక్టర్ మనుచౌదరి న్యాయమూర్తికి జ్ఞాపికను అందజేశారు.డీపీఓ దేవకి దేవి,డీఎల్పీఓ వెంకటేశ్వర్లు,ఎస్సీ కార్పోరేషన్ ఈడీ శ్రీరాం రెడ్డి,తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీఓ ప్రవీన్,ఎంపీఓ మంజుల,ఎస్సై కృష్ణారెడ్డి,మిషన్ భగీరథ ఏఈ అనిత,పంచాయతీ కార్యదర్శులు జీవన్ రెడ్డి డ్డి,సురేశ్,కరీం,మునీరుద్దీన్,ప్రసాద్,రాజిరెడ్డి, హజరయ్యారు. కలెక్టరుకు గ్రామస్తుల ఘన స్వాగతం గుగ్గిల్ల గ్రామ పర్యటనలో కలెక్టర్ మను చౌదరికి గ్రామస్తులు డప్పుచప్పుల్లతో ఘన స్వాగతం పలికారు.మాజీ సర్పంచ్ నాగ భూషణం,ఉపాధ్యాయుడు నారోజు శంకరా చారి,పలువురు గ్రామస్తులు కలెక్టర్ మను చౌదరికి పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి సన్మానించారు.

## చౌటకుర్ మండలంలో రాష్ట్ర ఎన్నికల అధికారి పర్యటన



పుల్కల్ మేజర్ న్యూస్బీ ఉమ్మడి మండల పరిధిలోని శివంపేట్ గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి శనివారం పర్యటించారు అధికారులతో సమావేశమై ఉపాధ్యాయులు పట్టభద్రుల ఎలక్ట్రోరల్ రూల్స్ గురించి అడిగి తెలుసుకున్నారు ఆయనతోపాటు జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఆర్డీవో పాండు పాల్గొన్నారు.

# రక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన




మద్దూర్/మేజర్ న్యూస్: మండలంలోని బైరాన్ పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు రక్షణ చట్టాలపై సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై షేక్ మహబూబ్ మాట్లాడుతూ శనివారం కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా సిపి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థి దశ చాలా కీలకం అని మీ దశను మీరే మార్చుకునే అవకాశం మీ చేతుల్లో ఉంటుందని అన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని సమయం దొరికినప్పుడల్లా మంచి మంచి మహానుభావుల చరిత్రను చదువుతూ ఉండాలని ఒక కుటుంబంలో మహిళ చదువుకుంటే కుటుంబం మొత్తం బాగుపడుతుంది అన్నారు. విద్యార్థులు అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలన్నారు. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియకూడదని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలపవద్దన్నారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ మీనాంజనేయులు, అధ్యాపకులు హుస్నాబాద్ షి టీం బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి కానిస్టేబుల్ శివకుమార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అప్పటి ఆనందం కొరకు నిండు జీవితాన్ని కోల్పోవద్దు : సీఐ విద్యాసాగర్



కొండపాక మేజర్ న్యూస్.... విద్యార్థులు తమ ఆనందం కొరకు అప్పటి తృప్తి కొరకు నిండు జీవితాన్ని కోల్పోవద్దని త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ అన్నారు మండల పరిధిలోని దుద్దెడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమానికి ఆయన పాల్గొని మాట్లాడారు విద్యార్థి దశ ఎంతో కీలకమని చెడు అలవాట్లకు బానిసలై బంగారు భవిష్యత్తును చెడగొట్టుకోవద్దని విద్యార్థులు సూచించారు మత్తు పదార్థాలు జూదము గుట్కా తదితర చెడు అలవాట్లకు బానిసలు కాకుండా తమ జీవితాన్ని ఉన్నత స్థాయికి ఎదగడానికి ఉపయోగించుకోవాలన్నారు తమ తల్లిదండ్రులు మిమ్ములను చదివించడానికి అనేక కష్టాలు పడి దానికి తగ్గ ప్రతిఫలాన్ని మీరు వారికి అందివాలని విద్యార్థులకు సూచించారు మత్తు మత్తు పదార్థాల బారిన పడి వారి భవిష్యత్తును ప్రమాదంలో పడేసుకుంటున్నారని వారు పేర్కొన్నారు మీ తోటి మిత్రులు ఎవరైనా గంజాయి సేవిస్తున్నట్లు వారికి మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాల గురించి అవగాహన కల్పించాలని ప్రధానంగా గంజారిట్టి మత్తు పదార్థాలు నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తుందని ఆయన అన్నారు ఇందులో భాగంగానే సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నియంత్రక్స్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు ఎవరైనా ఎక్కడైనా మత్తు పదార్థాలు చేయిస్తున్న రవాణా విక్రయాలు పాల్పడుతున్న వారిని పట్టుకుని ఈ విభాగం ప్రత్యేకతని అమ్మిన సేవించిన డయల్ 100 సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ కు 87 1266 71 00 కు సమాచారం ఇవ్వాలని సూచించారు సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు గంజాయి సమాచారం అందించిన వారికి నగదు పురస్కారం అందించబడుతుందని వారు తెలిపారు జిల్లాను గంజాయి డ్రగ్స్ రైతు జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరికి కృషి ఎంతో అవసరమని అన్నారు అట్టి పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రమాణం చేయించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సతీష్ కుమార్ అధ్యాపకులు పోలీస్ స్టేషన్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరి కృషితో నల్ల పోచమ్మ దేవాలయ అభివృద్ధి



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల :ఈరోజు నాగపురి గ్రామపంచాయతీ పరిధిలో గల నల్ల పోచమ్మ దేవస్థానం వద్ద చైర్మన్ గూడెపు మహేష్ ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ అభివృద్ధి గురించి మాట్లాడడం జరిగింది. జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారి సారధ్యంలో నల్ల పోచమ్మ దేవస్థానానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.ఐదు లక్షలతో సిసి రోడ్ నిర్మాణం.దేవస్థాన నిర్మాణానికి 31 లక్షల రూపాయలతో ఎస్టిమేషన్ వేయించి దేవాదాయ శాఖకు ప్రపోజల్ పంపడం జరిగింది.అలాగే ఇక్కడ నీటి కొరతకు మిషన్ భగీరథ నీటిని ఏర్పాటు చేయడానికి అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మా ప్రతాప్ రెడ్డి గారు చేపడుతుంటే ఇక్కడ స్థానిక నాయకులు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు చేస్తున్నట్టు ప్రచారం చేసుకుంటున్నారు మీరు ఇకనైనా ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోండి 10 సంవత్సరాలనుండి ఒక్క రూపాయి అభివృద్ధికి నోచుకోకుండా అలాగేనల్లపోచమ్మగుడికితలమానికమైనటువంటినల్ల పోచమ్మ చెరువు భూమిని %BRS% నాయకులకు కట్టబెట్టిన మీరు.మా నాయకుడి గురించి గానీ మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల గురించి గానీ తప్పుడు ప్రచారాలు చేసే ఊరుకోమని హెచ్చరిస్తున్నాను. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చెన్నమల్ల బాబు ముదిరాజ్ మరియు దేవాలయ ధర్మకర్తలు కోట వెంకటస్వామి, శనిగారం సత్తయ్య,మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు చెన్నమల్లు ఎల్లం, తదితరులు పాల్గొన్నారు..

# సమగ్ర కుటుంబ సర్వేను కంప్యూటర్లలో డాటా ఎంట్రీ చేయనున్నట్లు దుబ్బాక కమీషనర్ రమేష్ కుమార్



దుబ్బాక ( అర్ సి) దుబ్బాక మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ రాజకీయ విద్య, ఉపాధి, కుల సర్వే కు సంబంధించి సేకరించిన వివరాలను అత్యంత పారదర్శకంగా కంప్యూటర్లలో డాటా ఎంట్రీ చేయనున్నట్లు దుబ్బాక కమిషనర్ రమేష్ కుమార్ తెలిపారు.శనివారం దుబ్బాక పురపాలక కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించి చేపట్టిన డాటా ఎంట్రీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో కుటుంబ సర్వేలో భాగంగా 7767 ఇండ్లను ఎన్యుమరేటర్లు సర్వే చేయడం జరిగిందన్నారు. సర్వే చేసిన వివరాలను డాటా ఎంట్రీ చేసేందుకు మునిసిపల్ కార్యాలయం లో 58 కంప్యూటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. సర్వే వివరాలను కంప్యూటర్లలో నమోదు చేసేందుకు పురపాలక సిబ్బందితో పాటు ప్రైవేట్ డాటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా నియమించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కో కుటుంబ సర్వే వివరాలను కంప్యూటర్లో నమోదు చేసేందుకు ఈ నెలాఖరులోగా పూర్తిస్థాయిలో సర్వే వివరాలను ప్రభుత్వం సూచించిన ఆన్లైన్ సైట్లో నిక్షిప్తం చేస్తామన్నారు. ఆయన వెంట పురపాలక సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఓ మాజీ సైనికుడు మల్లేశం ఆవేదన

సిద్దిపేట:మేజర్ న్యూస్: భారత సైన్యంలో సేవలందించి విరమణ పొందిన తర్వాత తనకు ప్రభుత్వం కేటాయించిన స్థలం ముంపుకు గురి కావడంతో తీవ్రంగా నష్టపోతున్నానని మాజీ సైనికుడు మల్లేశం ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన తన భూమి విషయమై మాట్లాడారు.మాజీ సైనికుల కోటా కింద తనకు బెజ్జంకి మండలం దాచారం గ్రామంలోని సర్వే నెంబర్ 124 లో ఐదు ఎకరాల స్థలం కేటాయించారని తెలిపారు. అప్పటినుండి ఆ స్థలంలో తానే కబ్జాలో ఉన్నానని అయితే ఆ స్థలంలో రెండు ఎకరాలు మిషన్ కాకతీయ పేస్ 3లో ముంపుకు గురవుతుందని తాసిల్దార్ ఆదేశాలు జారీ చేశారన్నారు.తనకున్న స్థలంలో మామిడి,జామ,ఉసిరి,మునగ చెట్ల వంటివి సుమారు వెయ్యి వరకు మొక్కలు నాటి జీవనం కొనసాగిస్తున్నానని దీనికి గాను సుమారు ఇరవై ఐదు లక్షల వరకు పెట్టుబడి పెట్టి ఫెన్సింగ్ చేయించానని తెలిపారు. ముంపుకు గురవుతున్న భూమికి బదులుగా భూమి




ఇవ్వాలని సాగు చేస్తున్న చెట్లకు తగిన పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రమాద వశాత్తు మృతి చెందిన

## కానిస్టేబుల్ నవీన్ కుటుంబాన్ని పరామర్శించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి దుబ్బాక (అర్ సి) మేజర్ న్యూస్:దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామానికి చెందిన పెంబర్తి కిషన్ తమ్ముడు పెంబర్తి నవీన్ కానిస్టేబుల్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని కుటంబానికి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని అన్నారు. వారితోపాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి



కొండపాక మేజర్ న్యూస్ : హైదరాబాదులో పెరేడు గ్రౌండ్లో డిసెంబర్ ఒకటవ తేదీన నిర్వహించే మాలల సింహగర్జన ను విజయవంతం చేయాలని ఈఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ గుడిమల్ల సత్తయ్య కోరారు .శనివారం రోజున కొండపాక మండల కేంద్రంలోని మాల సంక్షేమ సంఘం భవనంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెరిగిన జనాభా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ పెంచాలన్నారు వర్గీకరణ ప్రక్రియను నిలిపివేసి సంక్షేమ ఫలాలు, దళిత బంధు లబ్ధిదారులను కులాల వారిగా ఎంపిక చేయాలన్నారు అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో పెండింగ్ లో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జంజీరపు ఎల్లేష్, మేడిపల్లి భాగయ్య, ఆరుట్ల నర్సింలు, జంజరపు మల్లేష్, ఆరుట్ల చంద్రయ్య, ముచాల రాజు, మేడిపల్లి ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిక్రీడల్లో పాల్గొంటున్న విద్యార్థులకు ఆర్థిక సాయం

## తాహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి



కుకునూరు పల్లి,మేజర్ న్యూస్ : కొండపాకలోఇటీవల జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్ జి ఎఫ్ జోనల్ బాల బాలికల బాక్సింగ్ పోటీల్లో ఆరు బంగారు పతకాలు సాధించిన కుకునూర్ పల్లి జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులను అభినందించిన స్థానిక తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో ఎంపిక కావాలని విద్యార్థులకు సూచించారు. క్రీడలను ప్రోత్సహిస్తున్న ఎంఈఓ బి.సత్తయ్య కు విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటున్నా విద్యార్థులకు ఎమ్మార్వో ఆర్థిక సాయం చేసి ఔదార్యాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి.సత్తయ్య ఫిజికల్ డైరెక్టర్ క్యాతం రాజ్ కుమార్ ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు....

# గంజాయి మొక్కలు సాగు చేసిన వ్యక్తికి ఐదేళ్లు జైలు శిక్ష రూ. 25,000 జరిమానా

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...వ్యవసాయ భూమిలో పంటలు సాగు చేస్తే.. పదోపరకు ఆదాయం వస్తుందని, పంటతోపాటు పంట చేనులో గంజాయి మొక్కలు సాగిస్తే లక్షల లాభం గడించవచ్చునని భావించిన వ్యక్తికి సంగారెడ్డిలో ఐదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ. 25000 జరిమానా విధిస్తూ జిల్లా న్యాయమూర్తి తీర్పునిచ్చారు.సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం పెద్దలోని గ్రామంలో మంగలి వెంకటేశం అనే వ్యక్తి గంజాయి సాగు చేశాడు.2018 నవంబర్ 6న ఎక్సైజ్ సీఐ మధుబాబు సిబ్బందితో దాడి చేసి 36 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సాగు చేసిన వ్యక్తిపై నమోదు చేసిన కేసు శనివారం సంగారెడ్డి జిల్లాలోని ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ట్ న్యాయమూర్తి శ్రీమతి జయంతి గంజాయి సాగు వెంకటేశ్వర్లకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 25000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.గంజాయి సాగు చేసిన వ్యక్తికి శిక్ష పడడానికి అన్ని రకాల చర్యలు చేపట్టిన ఎక్సైజ్ సీఐ మధుబాబు తో పాటు సిబ్బందిని ఎక్సైజ్



ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి. కమలహాసన్ రెడ్డి, హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ కే ఏ బి శాస్త్రి, అభినందించారు.

# ముఖ్యమంత్రి సహాయనిది సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన
## దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక (అర్ సి) మేజర్ న్యూస్: దుబ్బాక మండలం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ది దారులకు అందజేసిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు సీఎం రిలీఫ్ ఫండ్ ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మండల పట్టణ కేంద్ర పరిధిలోని మున్సిపాలిటీకి చెందిన కారంపూరి వజ్రవ్వకు 22500/ దుద్దెడ రాజయ్యకు 60.000/- మండల కంపే భాగ్యకు28,500/- మెదునూరి మధవికి 27,500/-అవధూత నాగరాజంకు 44000/ఐదుగురు లబ్ధిదారులకు 1.82.500/లక్ష ఎనబై రెండు వేల ఐదు వందల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు అప్పగించిన సిఐ

సిద్దిపేట:మేజర్ న్యూస్: పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లు సిఈఐఆర్ టెక్నాలజీ సహాయంతో స్వాధీనం చేసుకుని తిరిగి బాధితులకు అప్పగించే అవకాశాలు చాలా ఉన్నాయన్నారు సిద్దిపేట వన్ టౌన్ సిఐ వాసుదేవ రావు.గతంలో ఫోన్ పోయిందని ఫిర్యాదు చేసిన బాధితులు పోగొట్టుకున్న ఫోన్లను వెతికి పెట్టి శనివారం తన కార్యాలయంలో సంభందిత వ్యక్తులకు ఫోన్ అప్పగించారు సిద్దిపేట వన్ టౌన్ సిఐ.ఈ సందర్భంగా సిఐ వాసుదేవరావు మాట్లాడుతూ దెబ్బట కనకయ్య,సురేష్,లింగాల సతీష్ లు సిద్దిపేట పట్టణంలో నెల రోజుల క్రితం ఫోన్లు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని వెంటనే స్పందించిన పోలీసులు ఫిర్యాదు దారుల యొక్క ఫోన్ నెంబర్,ఐఎమ్ఈఐ నంబర్ ను సిఈఐఆర్ పోర్టల్ లో అప్లోడ్ చేశారని తద్వారా శనివారం ఫోన్లు ఎవరి వద్ద ఉన్నాయో కనుక్కున్నామని సంబంధిత వ్యక్తుల వద్ద నుండి ఫోన్లు రికవరీ చేసి సంబంధిత బాధితులకు అప్పగించామని చెప్పారు.ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్నా లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఫోన్ ఎత్తుకొని పోయినా సంబంధిత వ్యక్తులు కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన



సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) లో పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని తద్వారా పోగొట్టుకున్న ఫోన్ ను తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్ లు అమ్మితే కొనొద్దని సూచించారు.

# మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి గెలుపు పట్ల హర్షం పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : మహారాష్ట్ర ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందడం పట్ల పెద్ద శంకరంపేట మండలం బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ హర్షం వ్యక్తం చేశారు.. శనివారం పెద్ద శంకరంపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద బిజెపి నాయకులు కార్యకర్తలు మహారాష్ట్రలో బిజెపి గెలుపొందడంతో బాణసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు.. బిజెపి కూటముతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మంచి ఫలితాలు సాధించడం జరిగింది అన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు బండల శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ.. బిజెపి నాయకులు. ఎర్ర శ్రీహరి ..అంజన్న.. రాజు.. సాయికుమార్.. భూమేశ్వర్ .. వెంకయ్య.. సత్యనారాయణ.. తదితరులు పాల్గొన్నారు..

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి శనివారం అందజేశారు.. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని జూకల్ గ్రామానికి చెందిన అనసూజ కు 33 వేల రూపాయలు... రామోజీ పల్లి గ్రామానికి చెందిన చిరంజీవికి 25,500 రూపాయల చెక్కులను మాజీ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్... మాజీ ఎంపీటీసీలు.. బి ఆర్ ఎస్ నాయకులు.. దత్తు సురేష్ గౌడ్. వెంకట్ రెడ్డి.. యాదుల్.. . యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



# 30న ప్రజా సంకల్ప దీక్షకు తరలిరండి



చేర్యాల మేజర్ న్యూస్ : జేఏసీ సంప్రదింపుల వ్యవహారాల కమిటీ సమన్వయకర్త ఆగం రెడ్డి చేర్యాల : ఈనెల 30న తలపెట్టిన ప్రజా సంకల్ప దీక్షకు పట్టణం నుండి పెద్ద సంఖ్యలో తరలిరావాలని జేఏసీ రాజకీయ వ్యవహారాల సంప్రదింపుల కమిటీ సమన్వయకర్త పుర్మ ఆగం రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంకు ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడుతూ.. పట్టణ పరిధిలోని జేఏసీ భాగస్వామ్య పక్షాల ప్రతినిధులు నాయకులు బాధ్యతలు తీసుకొని వార్డులోని ప్రతీ ఇంటి నుండి తరలివచ్చి చేర్యాల ప్రజల ఆకాంక్షను తెలియజేయడంలో తన వంతు పాత్ర పోషించాలని కోరారు. ఈ సందర్భంలో పట్టణ పరిధిలోని అన్ని కులాల పెద్దలకు సంఘాల నాయకులకు ఒక బాధ్యతగా భావించి తరలించడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ తో పాటు అందే బీరయ్య, ఒగ్గు రాజు, మంచాల చిరంజీవులు, చెవిటి లింగం, ముస్తాల తార యదగిరి, తడక లింగమూర్తి, వంగ కృష్ణారెడ్డి, దాసరి శ్రీకాంత్, సనవాల ప్రసాద్, వంగపల్లి శ్రీనివాస్, అంబాల రాముగౌడ్, పచ్చిమడ్ల వెంకటయ్య, బండి శ్రీనివాస్, మిట్టపల్లి నర్సిరెడ్డి,భుమిగారి మధూకర్, తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచలం గిరి ప్రదక్షణకు ఈనెల
## 27న సూపర్ లగ్జరీ బస్సులు



రేగోడు సూర్య- మేజర్ న్యూస్: కార్తీక మాసం పురస్కరించుకొని ఈనెల27వ తేదీ నా బుధవారం.సాయంత్రం 4 గంటలకు నారాయణఖేడ్ నుంచి అరుణాచలం,గిరి ప్రదక్షణకు స్పెషల్ సూపర్ లగ్జరీబస్సు బయలుదేరుతుందని ఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం శనివారం తెలిపారు. మేనేజర్ మాట్లాడుతూ ప్రయాణికులు బస్సు బుకింగ్ చేసుకోవాలని సూచించారు. ఈ ప్రయాణంలో వేలూరు గోల్డెన్ టెంపుల్, కాణిపాకం సిద్ధి వినాయక గణపతి, అలంపూర్ జోగులాంబ తల్లి శక్తి పీఠం దర్శనాలు చేసుకోవచ్చని తెలిపారు. ఒక్క టికెట్టు ధర రాను, పోను చార్జీలు కేవలం 4,500 మాత్రమే అని తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సు బుకింగ్ కొరకు ఫోన్ నెంబర్స్ పిఆర్ఓ పాండు 9441071134, డిపో మేనేజర్ 9959223170, బుకింగ్ ఇంచార్జ్ 967666 7703 లను సంప్రదించాలని పేర్కొన్నారు.

# హైమాక్స్ లైట్లను ప్రారంభించిన
## వైస్ చైర్మన్ చింతా గోపాల్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు నిధులతో సదాశివపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లను శనివారం మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ లు కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో గాంధీ చౌక్ వద్ద, శ్రీకృష్ణ నగర్ కాలనీ ఆరవ వార్డులో, కబరస్థాన్ లో ప్రజల సౌకర్యార్థం హైమాక్స్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఐమాక్స్ లైట్ల ఏర్పాటుకు కృషి చేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సాతాని శ్రీశైలం , ఇంద్రమోహన్ గౌడ్, ఆకుల శివ, ప్రకాష్, శ్రీనివాస్ బిఆర్ఎస్ నాయకులు మోబిన్, నాగుల విజయకుమార్, ఖాజా, బరాడి శివ, మంబిగారి ఆంజనేయులు, నాగరాజ్, నాసర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే

## పైలెట్ ప్రాజెక్టు క్రింద మెదక్ జిల్లాకు చోటు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ఇందిరమ్మ ఇండ్ల సర్వే పైలెట్ ప్రాజెక్టు క్రింద మెదక్ జిల్లాకు చోటు కల్పించబడిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం హవేలీ ఘన్పూర్ మండలం లింగసాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మండ్ల సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద మెదక్, నిజామాబాద్, మహబూబ్ నగర్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు ఎంపిక కాబడినట్టు కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద మన మెదక్ జిల్లాకు చోటు దక్కడ అభినందనీయమని,ఇందులో హవేలీ ఘన్పూర్ మండలం లింగ్ సాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే తీరును సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ్ సాన్ పల్లి గ్రామం, మెదక్ మున్సిపాలిటీలో వార్డ్ నెంబర్-05 ఇందిరమ్మ ఇండ్ల. సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. సర్వే వేగం పెంచాలని,తెలంగాణలో సొంత జాగా ఉండి ఇండ్లు లేని నిరుపేదలకు తొలిదశలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ నర్సింలు, ఈడియం సందీప్ హవేలీ ఘన్పూర్ ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ సంధ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి

**● సంగారెడ్డి, అందోల్ ఆర్డిఓ కార్యాలయాలు తనిఖీ. ● ప్రత్యేక ఓటర్ నమోదు పరిశీలన. ● సంగారెడ్డి కలెక్టరేట్లో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశం. ● పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతన ఓటర్ నమోదు, ● ఎమ్మెల్సీ ఓటర్ నమోదు వివరాలు ఎన్నికల కమిషనర్‌కు తెలిపిన కలెక్టర్ క్రాంతి వల్లూరు**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి శనివారం జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెనింగ్ లను జిల్లాలోని సంగారెడ్డి, ఆందోల్ నియోజకవర్గాలలో పర్యటించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి, ఆందోల్ ఆర్డీవో కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి , అందోల్ ఆర్డిఓ కార్యాలయాలలో నూతన ఓటరు పరిశీలించారు. ఆన్లైన్ వేగవంతంగా చేయాలని సిబ్బందిని ఆదేశించారు. సంగారెడ్డి తార డిగ్రీ కళాశాల లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక బిఎల్ఓ లతో మాట్లాడి ఫారం 6, 7, 8 ఆన్లైన్, సాధారణ దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి లోని స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచిన ఈవీఎంలను పరిశీలించారు. అనంతరం సంగారెడ్డి సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశం అయ్యారు. జిల్లాలో ఎస్ ఎస్ ఆర్ 2025 ఓటరు నమోదు వివరాలు, ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు వివరాలు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు జిల్లాలోని ఆర్డీవోలు పాల్గొన్నారు.

## కొల్చారం మండలంలో డిపిఓ పర్యటన

**విధుల్లో తిరిగి పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి. సర్వే చేస్తున్న విధానాన్ని పరిశీలించారు**

కొల్చారం మేజర్ న్యూస్ :మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పర్యటించారు. గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ ఆర్థిక ఆదాయ విద్య ఉపాధి కులగన సర్వే ను ఆయన పరిశీలించారు. గ్రామంలోని పంచాయతీ చేస్తున్నటువంటి పనులను పరిశీలించి ప్రభుత్వం చేపడుతున్న సర్వే చేస్తున్న విధానాలు గమనించి గ్రామ పంచాయతీలోని వివిధ పనులను పరిశీలిస్తూ వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం, డంపు యార్డ్, అంగన్వాడి కేంద్రం, మంచినీటి సౌకర్యాలతో పాటు గ్రామపంచాయతీ భవన నిర్మాణాలను పరిశీలించారు. పంచాయతీ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సరైన సేవలు అందించాలని గ్రామంలోని



ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి వెంటనే స్పందించాలని కార్యదర్శి ప్రియాంకకు తెలియజేశారు.

## చేర్యాలలో కోర్టు పనులను పర్యవేక్షించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాలలో కోర్టు ప్రారంభోత్సవానికి సంబంధించిన పనులను పర్యవేక్షించిన సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి సాయి రమాదేవి గారు. ఈరోజు సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి సాయి రమాదేవి గారు చేర్యాలలో త్వరలో ప్రారంభించబోయే కోర్టు భవనాలను పరిశీలించి, జరిగిన పనులను పర్యవేక్షించి సంతృప్తి చెందినారు, జరగబోయే పనుల త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చేర్యాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భూమి గారు మనోహర్ గారు, వైస్ ప్రెసిడెంట్ కాటం సురేందర్ గారు, జాయింట్ సెక్రెటరీ పర్వతం రాములు గారు, కోశాధికారి అంకని సురేందర్ గారు, సీనియర్ న్యాయవాది ఆరెళ్ళ మహేందర్ గారు మరియు మెరుగు రమేష్, నీరటి వెంకటేష్ గార్లు మరియు అధికారులు మండల రెవెన్యూ అధికారి గారు,



మున్సిపల్ కమిషనర్ గారు, చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ గార్లు మరియు కోర్టు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## విజ్ఞాన భారతి పాఠశాలను సందర్శించిన

### మండల విద్యాధికారి ప్రవీణ్ బాబు



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : మండల కేంద్రములోని విజ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలను శనివారం రోజున మండల విద్యాధికారి ప్రవీణ్ బాబు సందర్శించారు. విద్యార్థుల , ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిష్టర్లను , తరగతి గదులను పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యాభివృద్ధికి చేపడుతున్న పలు అంశముల పై పాఠశాల కరస్పాండెంట్ తో చర్చించారు. మెరుగైన విద్యను అందించే విధంగా ఉపాధ్యాయులకు తగు సూచనలు తెలియజేశారు. పాఠశాల పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి బాల్ రాజు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



బెజ్జంకి,సూర్యన్యూస్:మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద స్వేరోస్ నెట్ వర్క్ వ్యవస్థాపకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్(విశ్రాంత ఐపీఎస్)జన్మదిన వేడుకలను స్వేరోస్ నెట్ వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్ర సురేష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బోనగిరి ప్రభాకర్ స్వేరో,పెద్దోళ్ల శ్రీనివాస్ యాదవ్,ప్రజా సంఘాల నాయకులు ఎలుక దేవయ్య,చింతకింది పర్శరాములు,దీటి బాలనర్సు,లింగాల బాబు, బోనగిరి ఆనంద్,సంగం రూపేష్,రాజు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలపై కళా ప్రదర్శన

### - 6 గ్యారంటీల పథకాలు అమలు లక్ష్యంగా ప్రదర్శనలు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం పలు గ్రామాలలో మెదక్ జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా తూప్రాన్ పట్టణం, మండలంలోని నర్సంపల్లి, వెంకట రత్నాపూర్ గ్రామాలలో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాపాలన పై సారథి కళాకారులు తమ ఆటపాటలతో అలరించారు. ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా ఇప్పటివరకు ప్రజలకు చేరువైన, చేరనున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు, వాటి ఆవశ్యకతను వివరించారు. రాష్ట్రంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో ప్రజాపాలన కళాయాత్రతో పల్లె పల్లె తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నారు. పండుగలా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేస్తూ పథకాల పైన అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ సిద్ధులు, ఎంపీడీవో శేషాద్రి, గ్రామ పంచాయతీ కార్యదర్శి కళ్యాణి, సాంస్కృతి సారథి తదితరులు పాల్గొన్నారు.

# చలిగాలి తీవ్రం..జర భద్రం

● ఫ్లూ విషయంలో అప్రమత్తంగా ఉండాలి ● చిన్నపిల్లలు, గర్భిణులు, వృద్ధులు మరింత జాగ్రత్త ● చలిగాలి సోకకుండా ఊలుదుస్తులు ధరించాలి ● పోషకాహారంతో రోగనిరోధక శక్తి పెంచుకోవాలి ● కామినేని ఆస్పత్రి వైద్యుల సూచన,




హైదరాబాద్, మేజర్ న్యూస్ : తెలంగాణ వ్యాప్తం గా రాబోయే వారం రోజుల పాటు చలిగాలులు చాలా తీవ్రంగా ఉండే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. దీనివల్ల ఫ్లూ జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయం కూడా హెచ్చరించింది. మూడేళ్లలోపు పిల్లలు, గర్భిణులు, 65 ఏళ్లు దాటిన వృ్ాఎద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఏమాత్రం వ్యాధి లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపింది. ఈ నేపథ్యంలో.. శీతాకాలంలో, ముఖ్యంగా చలిగాలులు తీవ్రంగా ఉన్న సమయంలో వచ్చే సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్స పద్ధతుల గురించి ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజిస్టు డాక్టర్ రవీందర్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ హరికిషన్, కన్సల్టెంట్ పీడియాట్రీషియన్ డాక్టర్ కంచన్ ఎస్ చన్నావర్ మీడియాతో మాట్లాడారు.డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. చలిగాలుల వల్ల శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ఎక్కువవుతాయి. అప్పర్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్లయితే సైనస్లోను, లోయర్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్లయితే ఊపిరితిత్తుల్లోను వస్తాయి. ఈ సమయంలో ఎక్కువగా వైరల్ న్యుమోనియా, బ్యాక్టీరియల్ న్యుమోనియా వచ్చే ప్రమాదం ఉంటుంది. కాబట్టి.. ముఖ్యంగా పిల్లలు, గర్భిణులు, వృ్ాఎద్ధులు జాగ్రత్తగా ఉండాలి. ఊలు దుస్తులు ధరించడం, చలికి గురయ్యే ప్రాంతాల్లో ఉండకపోవడం,రాత్రివూట చలినుంచి కాపాడే రగ్గుల్లాంటివి తప్పకుండా వాడడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఏమాత్రం సమస్య అనిపించినా తొలిదశలోనే వైద్యులను సంప్రదిస్తే చాలా వరకు తక్కువ సమయంలోనే తగ్గిపోతుంది. ఆలస్యం చేస్తేమాత్రం ఇది ప్రమాదకరంగా పరిణమిస్తుంది. లక్షణాలు ఇవీ.. చికిత్స ఇలా..శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు వచ్చినప్పుడు ముఖ్యమైన లక్షణం దగ్గు. దాంతోపాటు జలుబు, శ్వాసలో ఇబ్బంది, పిల్లికూతలు కూడా వస్తాయి. ఇలా కాకుండా కొన్నిసార్లు.. కేవలం జ్వరం, తల తిరగడం, పెద్దవారిలో డల్ అయిపోవడం, గుండె దడగా ఉండడం లాంటివి కూడా ఉంటాయి. ఈ వారం రోజుల్లో వీటిలో ఏ లక్షణం వచ్చినా వెంటనే వైద్యులను సంప్రదిస్తే వ్యాధిని కనుగొనేందుకు, కోలుకునేందుకు అవకాశం ఉంటుంది. వీటికి సాధారణంగా నెబులైజేషన్, యాంటీబయాటిక్స్, వ్యాధి లక్షణాలను బట్టి వాటిని తగ్గించే మందులు వాడతాం. అసలు చాలామందికి మన శరీరంలోని రోగ నిరోధక శక్తితోనే తగ్గుతుంది. ఆలస్యం చేస్తే మాత్రం ఎమర్జెన్సీలో చేరాల్సి వస్తుంది. ఉష్ణోగ్రతలు తగ్గుతున్నప్పుడు ఇంకా జాగ్రత్తగా ఉండాలి. పగటికి, రాత్రికి చాలా తేడా ఉంటుంది. రాత్రవూట చలికి లోనవకుండా ఇంకా జాగ్రత్త పాటించాలి. తగిన పోషకాహారంతో రోగనిరోధక శక్తిని కాపాడుకోవాలి. రోజుకు కనీసం ఏడెనిమిది గంటలు నిద్రపోవాలి. వృ్ాఎద్ధులు కోలుకోవాలంటే ఎక్కువ సమయం వ్యాధి అనేది ఎవరికైనా రావచ్చు. అయితే యుక్తవయసు వారి కంటే 65–70 ఏళ్లు దాటినవారికి రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. వీరికి సమస్యలు వచ్చే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది. వీరిలో వైరల్, బ్యాక్టీరియా ప్యాటర్న్ ఒకేలా ఉంటుంది. కానీ యుక్తవయసులో ఉన్నవారు 24 గంటల్లో కోలుకుంటే వీరికి 48 నుంచి 72 గంటల వరకు సమయం పడుతుంది. గర్భిణులూ మందులు వాడాల్సిందే: గర్భిణులు అన్నిరకాల మందులు తీసుకోకూడదని చెబుతుంటారు. కానీ, మొదటి 12 వారాల వరకు మాత్రమే కొంత జాగ్రత్తగా చూసుకోవాలి. ఆ తర్వాత సాధారణంగా లక్షణాలను బట్టి అన్ని రకాల మందులు ఇవ్వచ్చు. వాటివల్ల బేబీకి అపాయం జరగదు. బేబీకి ఏమైనా అవుతుందేమోనన్న భయంతో మందులు అస్సలు వాడకపోతే.. తల్లికి ఉండే ఇన్ఫెక్షన్ శిశువుకు కూడా సోకే ప్రమాదం ఉంటుంది. అందువల్ల వైద్యుల సలహాలు తీసుకుని తగిన మందులు తప్పనిసరిగా వాడాలి అని డాక్టర్ రవీందర్ రెడ్డి సూచించారు.

**పాటించాల్సిన జాగ్రత్తలివీ :** ఇదే విషయం గురించి ఆస్పత్రికి చెందిన ★సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ హరికిషన్ మాట్లాడుతూ, జ్వరం ఎక్కువగా వస్తున్నా, ఊపిరి పీల్చుకోవడం కష్టం అవుతున్నా,పెదవులు నీలంగా మారుతున్నా, ప్రవర్తనలో తేడా గమనించినా.. వెంటనే వైద్యులను సంప్రదించాలి. దగ్గుతున్నప్పుడు, తుమ్ముతున్నప్పుడు తప్పనిసరిగా నోటిని కర్చీఫ్తో మూసుకోవాలి. చేతులు ఎప్పటికప్పుడు సబ్బుతో శుభ్రం చేసుకోవాలి. ఇతరుల నుంచి కొంత దూరం పాటించాలి. తగినంత నీరు తాగాలి. అనారోగ్యంగా ఉంటే ఇంటికే పరిమితం కావాలి. ఇతరులతో షేక్ హ్యాండ్లు ఇవ్వద్దు. అనారోగ్యంతో ఉన్నవారికి దూరంగా ఉండాలని చెప్పారు.

డాక్టర్ కంచన్ ఎస్ చన్నావర్ మాట్లాడుతూ, ఇన్ఫ్లుయెంజా వైరస్ల వల్ల వచ్చే సీజనల్ ఫ్లూ అనేది అన్ని వయసుల వారికీ వస్తుంది. పిల్లల్లో దీని ప్రభావం ఎక్కువ. వారికి రోగ నిరోధక శక్తి అప్పుడప్పుడే రూపొందుతుంది, దానికితోడు స్కూళ్లలోను, డే కేర్ సెంటర్లలోను అందరితో కలిసి ఉంటారు కాబట్టి వ్యాధులు సోకే ముప్పు ఎక్కువ. ఇన్ఫ్లుయెంజా వైరస్లలో ఏ, బీ, సీ, డీ అనే నాలుగు రకాలుంటాయి. ఎవరైనా దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, మాట్లాడినప్పుడు వచ్చే గాలి తుంపరల నుంచి సోకుతుంది. ఏదైనా ఉపరితలం మీద వైరస్ను ముట్టుకుని, అదే చేత్తో ముక్కు, నోరు, కళ్లు తాకినా వస్తుంది. ఇన్ఫెక్షన్ ఉన్న వారికి దగ్గరగా ఉన్నా వస్తుంది. పిల్లలకు సాధారణంగా తీవ్రజ్వరం, చలి, ఒళ్లునొప్పులు, గొంతు బొంగురుపోవడం, ముక్కు కారుతుండడం, దగ్గు, అలసట, వాంతులు, విరేచనాలు లాంటి లక్షణాలు ఉంటాయి. ఆరు నెలలు దాటిన పిల్లలకు తప్పనిసరిగా ఫ్లూ వాక్సిన్ వేయించాలి. ఏడాదికోసారి ఇలా వేయిస్తే చాలావరకు ఫ్లూ జ్వరాలు రావు. చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి, 20 సెకండ్ల పాటు సబ్బు, నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇతర జాగ్రత్తలన్నీ పెద్దలు తీసుకున్నట్లే పిల్లలూ తీసుకోవాలి. 104 డిగ్రీల కంటే ఎక్కువ జ్వరం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఫ్లూ నివారణలో పాఠశాలలది కీలకపాత్ర. అనారోగ్యంగా ఉన్న పిల్లలను ఇళ్లకు పంపేయడం, మిగిలిన వారిని జాగ్రత్తగా గమనించి పరిశుభ్రత నేర్పడం వారి విధి అని డాక్టర్ కంచన్ ఎస్ చన్నావర్ సూచించారు.

## హాలిడే ప్యాకేజీలపై 70వేల క్యాష్ డిస్కౌంట్, బంపర్ డ్రా ప్రకటించిన సదరన్ ట్రావెల్స్




హైదరాబాద్ మేజర్ న్యూస్ : 1970 న్యూ ఢిల్లీలో సదరన్ ట్రావెల్స్ స్థాపించబడి , టూరిజం మరియు హాస్పిటాలిటీ రంగంలో దేశంలోని ప్రముఖ సంస్థల్లో ఒకటైన సదరన్ ట్రావెల్స్ తమ అతిపెద్ద డిస్కౌంట్ సిల్ ట్రావెల్ హంగామా సిల్ 2024 తో వచ్చింది. ఈ గ్రాండ్ ట్రావెల్ హంగామా సిల్ నవంబర్ 22, 2024 నుండి భారతదేశంలోని తమ సంస్థ కార్యాలయాలలో జరుగుతుంది. ఈ ట్రావెల్ హంగామా సేల్ సమయంలో, సదరన్ ట్రావెల్స్, అంతర్జాతీయ మరియు దేశీయ టూర్ ప్యాకేజీలపై బెస్ట్ –ఇంటర్నేషనల్ డెమెస్టిక్ హాలిడే ప్యాకేజీలపై గరిష్టంగా 70వేల క్యాష్ డిస్కౌంట్ ఆఫర్లు2500 కంటే ఎక్కువ అంతర్జాతీయ దేశీయ ప్యాకేజీ టూర్లపై భారీ తగ్గింపు.మహాధమాకా లక్కీ డ్రాలో కియా కార్, బైక్ , సింగపూర్ ప్యాకేజీ, 10 గ్రాముల గోల్డ్ కాయిన్ , మరెన్నో గెలుచుకునే అవకాశం కలదు.కోవిద్ తర్వాత, ట్రావెల్ మరియు టూరిజం పరిశ్రమ దేశీయంగా మరియు అంతర్జాతీయంగా గొప్ప వురోగతి చవిచూసింది మరియు సదరన్ ట్రావెల్స్ ఈ వురోగతిలో ముందంజలో ఉంది. సదరన్ ట్రావెల్స్ బుకింగ్లో గత సంవత్సరంతో పోలిస్తే 150 శాతం వృ్ాఎద్ధి రేటుతో ముందుకు సాగుతుంది అని సదరన్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ. కృ్ాఎష్ణ మోహన్ అన్నారు. ఈ పెరుగుదల దేశీయ మరియు అంతర్జాతీయ యాత్రలను ఆస్వాదించే ప్రయాణికులలో నూతన ఉత్సాహాన్ని నింపుతుంది. సదరన్ ట్రావెల్స్ దేశీయంగా, అయోధ్య, వారణాసి మరియు కాశీ వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, కాశ్మీర్, కేరళ, సిక్కిం, గోవా, వంటి సుందరమైన ప్రదేశాలను ప్రకృ్ాఎతి ప్రేమికులకు ఉత్తమ ఎంపికలుగా ఉన్నాయి, అంతర్జాతీయంగా, ప్రయాణికులు యూరోప్, శ్రీలంక, వియత్నాం మరియు కంబోడియా, దుబాయ్ షాపింగ్ ఫెస్ట్ వంటి సుందరమైన ప్రదేశాలను సందర్భచగలరు.ట్రావెల్ హంగామా సేల్ లో ప్రయాణికులు తమకు నచ్చిన ఏదైనా టూర్ ప్యాకేజీని భారీ డిస్కౌంట్ లో పొందవచ్చు. తమకు నచ్చిన టూర్ 5000/– టోకెన్ అడ్వాన్సుతో బుక్ చేసుకోగలరు. ఈ అడ్వాన్సును దేశీయ మరియు అంతర్జాతీయ టూర్లకు వినియోగించుకోవచ్చుఈ సంవత్సరం, సదరన్ ట్రావెల్స్ దేశీయ మరియు అంతర్జాతీయ గమ్యస్థానాలకు 2500+ కస్టమైజ్డ్ మరియు గ్రూప్ ప్యాకేజీలను ప్రారంభించింది. యూరప్, జపాన్ చెర్రీ బ్లోసమ్, ఆఫ్రికా, స్కాండినేవియా మరియు ఆస్ట్రేలియా, దుబాయ్, యూ ఎస్ ఏ , కెనడా మరియు ఫార్ ఈస్ట్ ఆసియా, ప్యాకేజీలను అందిస్తున్నారు దేశీయ ప్రయాణికుల కోసం, రాజస్థాన్, కేరళ, అండమాన్, చార్ ధామ్ యాత్ర, హిమాచల్, కాశ్మీర్, ఈశాన్య, తమిళనాడు మరియు గుజరాత్ వంటి ప్రదేశాలు ఉన్నాయి. మీరు తక్కువ బడ్జెట్ లో ప్రయాణం, ఫ్యామిలీ హాలిడేస్, హనీమూన్లు, వెల్నెస్ రిట్రీట్లు, సాహస యాత్రలు లేదా గ్రూప్ యాత్రలు కోసం వెతుకుతున్నా, ట్రావెల్ హంగామా సిల్ లో అన్నీఉన్నాయి.అన్నారు

## భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 99వ జన్మదిన వేడుకలు

### పాల్గొన్న పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో భగవాన్ శ్రీ సత్య సాయి మందిరంలో శ్రీ సత్య సాయి సేవా సమితి ట్రస్ట్ సభ్యులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 99 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ మహా నారాయణ సేవ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్ ,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీక్షణం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ఎమెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రతీక్షణం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని, ప్రజల తన దృ్ాఎష్టికి తీసుకు వచ్చే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు సాయశక్తుల కృ్ాఎషి చేస్తున్నానని ఎమెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభిపూర్ కార్యాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రజలు తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా, అందుకు ఆయన సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు శుభకార్యాల వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## గోకుల్ ప్లాట్స్‌లో అగ్నిప్రమాదం



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్, ఎస్ అండ్ ఎస్ హోమ్స్ ఫ్లాట్ నంబర్స్ 367, 368లో షాక్ సర్క్యూట్ జరిగింది. మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటన సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది, స్థానికులతో కలిసి మంటలను ఆర్పి వేశారు. ఈ భవనానికి ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ లేవని ఫైర్ సిబ్బంది గుర్తించారు. ఇంట్లో చిక్కుకున్న వృ్ాఎద్ధులు మోహన్ దాస్, కృ్ాఎష్ణవేణిలను ఫైర్ సిబ్బంది క్షేమంగా బయటకు తీసుకువచ్చారు. ఈ భవనానికి ఫైర్ సేఫ్టీ పరికరాలు లేవని ఫైర్ సిబ్బంది గుర్తించారు. అయితే అక్కడున్న నివాసితులకు ఎలాంటి ప్రాణహాని జరగలేదని తెలిపారు.

## యువకుడి అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: అకౌంట్లో డబ్బులు డ్రా చేసుకోవడానికి వెళ్లిన యువకుడు అదృ్ాఎశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద అంబర్ పేట కు చెందిన ఏదుల అరుణ్ కుమార్ స్థానికంగా ఉన్న ఎస్బిఐ బ్యాంకులో శాలరీ క్రెడిట్ అయ్యిందని, తెచ్చుకుంటానని చెప్పి రాంనగర్ నుంచి పెద్ద అంబర్పేటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు అతడికి ఫోన్ చేయగా ఫోన్ తీయడం లేదు. పెద్ద అంబర్పేట నందు వెతకగా ఎటువంటి ఆచూకీ లేదు. తల్లి ఏధుల లత ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# దుబ్బాకకు చేరుకున్న మాలల మహాపాదయాత్ర

**- ఎస్సి వర్గీకరణ రద్దు చేసే వరకు ఐక్యంగా పోరాడాలి -మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్.**



దుబ్బాక ( అర్ సి) దుబ్బాక మేజర్ న్యూస్: ఎస్సి వర్గీకరణ ను రద్దు చేయాలంటూ జాతీయ మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అన్నారు. అక్టోబర్ 25, 2024 భద్రాచలం నుండి పాదయాత్రగా శుక్రవారము రాత్రి దుబ్బాక కు చేరుకోగా అంబేద్కర్ సంఘం సభ్యులు స్వాగతం పలికి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ రద్దు చేసే వరకు ఐక్యంగా పోరాడాలన్నారు. వచ్చే నెల 1న హైదరబాద్ లో జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను వెనకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ కు డిసెంబర్ 01,2024 వరకు 38 రోజులు 1000,కిలోమీటర్లు 16, జిల్లాలో 35 నియోజక వర్గాలు పాదయాత్ర చేయడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం సాయంత్రం సిద్ధిపేట ధర్మారం నుండి రాత్రి కి పాదయాత్ర దుబ్బాక కు చేరుకోవడం జరిగిందన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాల్వ లింగం 14వార్డ్ కౌన్సిలర్ ఆస యాదగిరి మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ అస స్వామి పిఏస్ సిఏస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ 9వార్డ్ కౌన్సిలర్ బత్తుల స్వామి అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బావాజీ రమేష్ కార్యదర్శి అస శేఖర్ సహాయ కార్యదర్శి, బావాజీ శ్రీనివాస్ కోశాధికారి ప్రభాకర్ సంఘ సభ్యులు అస బక్కులు తునీకి సురేష్ నర్సింలు దయాకర్ శ్రీకాంత్ శ్రీధర్ నవీన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలిఫ్ పండ్ పేదలకు వరం లాంటింది

**లబ్ది దారులకు చెక్కులు పంపిణి చేసిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



దుబ్బాక (అర్ సి) మేజర్ న్యూస్: సిఎం రీలి పండ్ చెక్కులు నిరుపేదలకు వరంలాటిదని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిఅన్నారు. మండల కేంద్రమైన తోగుట లో మండల పరిధిలోని పెద్దమసాన్ పల్లి గ్రామానికి చెందిన వెంకట్ గౌడ్ కి చెందిన 17500.గుడికందుల గ్రామానికి చెందిన మహిపాల్ రెడ్డి కి 60.000 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భాగా ఆయన మాట్లాడుతూ సిఎం రిలిఫ్ పండ్ వరం లాంటిదిని ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం కోఆర్డినేటర్ చెరుకు విజయ రెడ్డి (అమర్ ) దౌల్తాబాద్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రాములు కన్గల్ సొసైటీ డైరెక్టర్ నారాయణ రెడ్డి జిల్లా నాయకులు మైపాల్ రెడ్డి సోలిపేట ప్రసాద్ రెడ్డి పద్మకార్ రెడ్డి నిరంజన్ రెడ్డి మాస్టి కనకయ్య బచ్చగౌడ్ లాల్ శ్రీకాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు :అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గడ్డ మీది రేఖస్వామి



దుబ్బాక ( అర్ సి) మేజర్ న్యూస్: దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియాల్ గ్రామం లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల స్కూల్లో సైన్స్ లాబరేటరీ కంప్యూటర్ ల్యాబ్ ను అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గడ్డమీది రేఖ స్వామి ప్రధానోపాధ్యాయులు ఎండి అఫ్జల్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు.దఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు స్కూల్ చైర్మన్ రేఖ స్వామి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు కంప్యూటర్ లాబరేటరీలతో ఎంతో నైపుణ్యం చేకూరుతుందన్నారు. తీరితోపాటు ప్రాక్టికల్స్ చేయడం ద్వారా విద్యార్థుల మేధస్సు పెరుగుతుందని తెలిపారు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని సౌకర్యాలతో మంచి ఫ్యాకల్టీతో ఇంగ్లీష్ మాద్యంలో బోధన జరుగుతుందని ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- ప్రజావాణి, సీఎం ప్రజావాణి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి. -రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఫిర్యాదులను పరిష్కరించాలి.**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...ధరణి మాడ్యూల్స్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులు ,ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి రెవెన్యూ అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లతో ధరణి పెండింగ్ సమస్యలు, ప్రజావాణి, సీఎం ప్రజావాణి, నూతన ఓటరు నమోదు - ఎస్ ఎస్ ఆర్ 2025, తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ధరణి సమస్యల పరిష్కారం, ప్రజావాణి సమస్యల పరిష్కారం, నూతన ఓటరు నమోదు తదితరు అంశాలలో రెవిన్యూ యాంత్రాగం ప్రధాన భూమిక పోషించాలన్నారు.ధరణి మాడుల్స్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే క్లియర్ చేసేలా రెవెన్యూ అధికారులు కృషి చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని మండల తహసీల్దార్లను ఆదేశించారు.ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. సక్సేషన్, పెండింగ్ మ్యూ టేషన్ వంటి దరఖాస్తులకు అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.. ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తులు వచ్చే నెల మొదటి వరం లోగా పూర్తి చేయాలనీ అన్నారు . కొత్తగావచ్చే ప్రజావాణి ధరకాస్తులకన్నా ముందే పాతవాటిని పూర్తిగా పరిష్కరించాలని ఆదేశించారు . మండలవారీగా పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా రెవెన్యూ అధికారులు కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. అక్రమకట్టడలపై చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు , చెరువులు ,ప్రభుత్వ భూములను కచ్చితంగా కాపాడాలని అన్నారు , పట్టణాలలో ఎల్ ఆర్ ఎస్ అప్లికేషన్ లను త్వరగా పూర్తిచేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పద్మజారాణి , జిల్లాలోని ఆర్డీవోలు తాసిల్దార్ లో పాల్గొన్నారు.

# మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- మత్స్యకారులకు జీవనోపాధి కల్పించాలి**

**- చెరువులోకి చేపపిల్లలను వదిలిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : చెరువులపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్న మత్స్యకారులకు అన్ని రకాల చేపపిల్లలను సకాలంలో అందజేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సదాశివపేటలోని ఉబా చెరువులో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, స్థానిక బిఆర్ఎస్ నేతలతో కలసి 28 వేల చేపపిల్లలని వదిలిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఫిషరీస్ ఏడి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, నాయకులు శివరాజ్ పాటిల్, కౌన్సిలర్లు సాతని శ్రీశైలం, ఇంద్రమోహన్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లేపల్లి లో వారం రోజులపాటు ట్రైనీ కలెక్టర్ల పర్యటన



కొండాపూర్ మేజర్ న్యూస్:- మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో 23 నుండి 30 వరకు వారం రోజులపాటు ట్రైనీ కలెక్టర్లు పర్యటించనున్నారు వారం రోజులపాటు అక్కడే బస చేయనున్నట్లు అధికారులు తెలిపారు గ్రామస్థాయిలోని సామాజిక రాజకీయ స్థితిగతులను( %దీ్రా ా%) బిలో ప్రాపర్టీ కుటుంబాలతోపాటు భూమిలేని నిరుపేదల స్థితిగతుల గురించి మహిళ ఆర్థిక సామాజిక అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయనున్నారు మంగళ, దీక్ష, మేనస,
సచిన్ చూబె , రాజస్థాన్ బీహార్ తమిళనాడు ఉత్తరాంచల్ వివిధ రాష్ట్రాలకు చెందిన ట్రై నీ కలెక్టర్లు పర్యటించనున్నట్లు ఎంపీడీవో టి శ్రీనివాస్ గ్రామ కార్యదర్శి కటకం శ్రీనివాసులు తెలిపారు.

# నూతన సిఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



జిన్నారం మేజర్ న్యూస్:ఐడిఏ బొల్లారం నూతన సిఐ గా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ రెడ్డిని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పి.జైపాల్ రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీలో శాంతిభద్రతల స్థాపనకు కృషి చేయాలని సిఐని కోరారు. విధి నిర్వహణలో సంపూర్ణ సహకార అందిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంద్రారెడ్డి, విట్టల్ చారి, తాహిర్, సుదర్శన్ రెడ్డి, రమేష్ రెడ్డి, రాజు నాయక్, రవీందర్ రెడ్డి, యువ నాయకులు బషీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరామర్శ



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణాఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల్ వాసర్ గ్రామనీకి చెందిన కాంగ్రెస్ నాయకులు హన్మంత్ రావ్ కూతురికి గుర్తు తెలియని వాళ్ళు పెట్రోల్ పోసి నిప్పంటించి గాయపడిన య-వతి విషయం తెలుసుకొని శనివారం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రి కి వెళ్లి వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి అండాగా ఉంటామని తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి వారి వెంట శివాజి పాటిల్ జైవంత్ దివాకర్ రెడ్డి బాబు రావ్ పాటిల్ జగదీష్ సంజీవ్ నాగేందర్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు